క్లుప్తంగా

సేవా కార్యక్రమాలను విస్తరించాలి



తమ్మడపల్లెలో చలివేంద్రం ప్రారంభిస్తున్న చైర్మన్, జెడ్పీటీసీ

మహానంది: యువకులు సేవా కార్యక్రమాలను విస్తరించాలని మహానంది దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి తెలిపారు. తమ్మడపల్లె గ్రామంలో ప్రభాస్ అభిమానులు రహీం, మహేంద్ర, ముకుందారెడ్డి, సుధీర్ ఆధ్వర్యం లో ఆదివారం చలివేంద్రం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువకులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ఆత్మకూరు: పట్టణంలోని కొత్తబస్టాండ్ ఎదుట విశ్వంభర ఎరువులు విత్తనాల దుకాణ యజమాని రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం న్యాయవాది శ్రీధర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో ఉంచుకుని ఆత్మకూరు పట్టణానికి వచ్చే వారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలోఎరువు, విత్తనాల దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

ఫ్రీజర్ బాక్స్ విరాళం



ప్రత్యేక ప్రార్థన చేస్తున్న సీఎస్ఐ సంఘస్తులు

నందికొట్కూరు: సీఎస్ఐ పునరుత్థాన ఆలయ సంఘానికి కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్ ఆదివారం ఫ్రీజర్ బాక్స్ విరాళంగా అందజేశారు. దీని విలువ రూ. 80 వేలు ఉంటుంది. అనంతరం రెవరెండ్ ఫాదర్ వరప్రసాద్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీఎస్ఐ సంఘం సెక్రటరీ జాన్ క్రిసోస్టమ్, కోశాధికారి జయచంద్ర, కమిటీ సభ్యులు, శాప్ జిల్లా కో ఆర్డినేటర్ రవికుమార్ దాత వేల్పుల ఆనంద్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆటపాటలతో చదవడం మాకిష్టం




విద్యార్థులతో పుస్తకపఠనం చేయిస్తున్న దృశ్యం

కొత్తపల్లి: మండల కేంద్రంలోని గ్రంథాలయం లో లైబ్రేరియన్ కౌసల్య ఆధ్వర్యంలో ఆటపాటలతో విద్యార్థులకు ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. కారమ్స్, తాడాట, కుర్చీలాట వంటి ఆటలను విద్యార్థులతో ఆడించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల జీవితచరిత్ర పుస్తకాలు, నీతికథల పుస్తకాలను చదివించారు. చదువు ప్రతి ఒక్కరికి అవసరమని సూచించారు.

పంటలకు నీరందించండి

పాములపాడు: పంటలకు నీరందించకుండా బానకచర్ల పవర్ ప్లాంట్‌కు కేసీ నీరు తరలిస్తున్నారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ స్వాములు అన్నారు. ఆదివారం పవర్ ప్లాంట్‌కు నీటిని తరలించే ప్రాంతంలో రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. కేసీ కెనాల్ అధికారులు రైతుల బాగోగులు చూడకుండా పవర్ ప్లాంటుకు నీటిని తరలిస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఆ అధికారుల పై చర్యలు తీసుకొని పంటలకు నీరందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు వెంకటరమణ, కురుమన్న, నాగేశ్వరరావు, వలి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మహానందీశ్వరుడి సన్నిధిలో..



పీఎస్ చిరంజీవి చౌదరితో అటవీశాఖ, ఆలయ సిబ్బంది

మహానంది: మహానందీశ్వరస్వామి సన్నిధిలో ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఐఎఫ్ఎస్ చిరంజీవి చౌదరి ఆదివారం పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ నీలకంఠరాజు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీ కామేశ్వరీదేవి, మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. పూజల అనంతరం వేదపండితులు రవిశంకర అవధాని స్వామివారి ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు. ఆయన వెంట జీబీఎం ఎఫ్ఆర్ఓ త్రినాథ్, మహానంది డీఆర్ఓ సుబ్బయ్య పాల్గొన్నారు.

భగ్గుమంటున్న భానుడు

- రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- విలవిల్లాడుతున్న ప్రజలు
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు



గువ్వలకుంట్ల గ్రామసమీపంలో పనిప్రదేశంలో చెట్టు నీడన సేదతీరుతున్న ఉపాధి కూలీలు

కొత్తపల్లి: వేసవికాలం ఆరంభం అయింది. ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. వేసవిసెగ ప్రజలను అనారోగ్యాల బారిన పడేలా చేస్తోంది. ఉదయం నుంచే భానుడు భగ్గుమంటూ ఎవరినీ బయటికి రానివ్వకుండా కట్టిపడేస్తున్నాడు. మధ్యాహ్న సమయంలో ప్రజలు బయటికి రావాలంటే బెంబేలెత్తుతూ ఇళ్లలోనే ఉంటూ సేదతీరుతున్నారు.

43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

ప్రస్తుతం నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గాల్లో 40 నుంచి 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండ దెబ్బకు చిన్నలు, పెద్దలు, వృద్ధులు, బయటికి రావాలంటే బెంబేలెత్తుతున్నారు. వడదెబ్బ బారిన పడే అవకాశం ఉండటంతో అత్యవసరమైతే తప్ప ఎవరు అనవసరంగా బయటికి రావద్దని అధికారులు, వైద్యులు సూచిస్తున్నారు. మధ్యాహ్నం రోడ్లు మొత్తం నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఉపాధి కూలీలకు సైతం ఎండల తీవ్రత కారణంగా ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేసుకునే వెసులు బాటు కల్పించారు. పని ప్రదేశంలో నీడ సౌకర్యం, నీటి వసతి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నారు.

వేసవి తాపం నుంచి బయటపడాలంటే...

వేసవితాపం నుంచి బయట పడాలంటే ముఖ్యంగా వడదెబ్బ భారిన పడకుండా ఉండేందుకు వైద్యులు పలురకాల సూచనలు చేస్తున్నారు. వాటిని పాటించడం వల్ల కొంతమేర ఎండతీవ్రతను తట్టుకొని నిలబడ గలిగే శక్తిని పొందవచ్చంటున్నారు.

- డీ హైడ్రేషన్ కాకుండా నీటిని తరుచూ తాగుతూ ఉండాలి.
- పడిగడుపున 1 లీటరు నీటిని, ప్రతిరోజూ 3 నుంచి 4 లీటర్ల నీటిని తాగాలి.
- బయటకి వెళ్తే తలకు క్యాప్ ధరించచాలి లేదా గొడుగు వాడాలి.



కొత్తపల్లిలో నిర్మానుష్యంగా ప్రధాన రహదారి

- ఎండవేడిమి నుంచి తట్టుకునేలా కాటన్ దుస్తువులు వేసుకోవాలి.
- రసాయనాలు కలిపిన కూల్‌డ్రింక్స్, టీ, కాఫీ, మసాలా, ఫాస్ట్‌ఫుడ్ వంటివి తినకుండా జాగ్రత్త వహించాలి.

ఎండలకు బయటికి వెళ్లలేక పోతున్నాం



ఎండలు మండిపోతున్నాయి. ఉదయం నుంచే వేడితీవ్రత ఎక్కువగా ఉంది. పనులకు వెళ్లాలంటే భయమేస్తోంది. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ తగులుతుందేమో అని అందరం భయభ్రాంతులకు గురవుతున్నాము. పనికి వెళ్లినచోటకూడా ఎండకు ఎక్కువ సమయం పనిచేయలేక పోతున్నాము.

– కిరణ్‌కుమార్, ఉపాధికూలీ, గువ్వలకుంట్ల

జాగ్రత్తలు తీసుకోవాలి ..



గ్రామాల్లోని ప్రజలు ఎక్కువగా పనుల నిమిత్తం ఎండను సైతం లెక్కచేయకుండా బయటి వస్తుంటారు. అటువంటి వారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి. ఎండలు అధికంగా ఉన్నందున ఉదయం, సాయంత్రం సమయంలో బయటివచ్చి పనులు చేసుకోవాలి. వడదెబ్బబారిన పడకుండా ఎక్కువగా ద్రవపదార్థాలను తీసుకోవడం మంచిది. ఇంట్లో సేదతీరే వారు కిటికీలను తెరిచి ఉంచాలి. అత్యవసర సమయాల్లో బయటికి వస్తే గొడుగు, టోపీ వంటివి తప్పక వాడాలి.

– వినోద్‌కుమార్, వైద్యాధికారి, కొత్తపల్లి ప్రభుత్వ వైద్యశాల

- కొబ్బరి నీళ్లు, పుచ్చకాయ, తాటిముంజలు, కూరగాయలు, ఎక్కువగా తీసుకోవాలి.
- ఆల్కహాల్, మాంసం వంటివి వేసవిముగిసే వరకు తీసుకోకుండా ఉంటే మంచిదని వైద్యులు చెబుతున్నారు.

కందిపంట దగ్ధం

జూపాడుబంగ్లా: ఓ రైతు తన పొలంలోని చెత్తను తగులబెట్టగా మంటలు విస్తరించి మరో రైతు బోయవెంకటరమణ పొలంలోని కందిపంటకు వ్యాపించి కాలిబూడిదైన ఘటన ఆదివారం తాటిపాడు గ్రామంలో చోటుచేసుకుంది. బాధిత రైతు వెంకటరమణ తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన బాలయ్య అనే రైతుకు చెందిన ఎకరం పొలాన్ని రూ.20వేల ముందస్తు కౌలు చెల్లించి రబీ సీజన్‌లో కందిపంటను సాగుచేశాడు. చేతికందిన కందిపంటను కోసి కట్టలు కట్టి పొలంలో ఉంచాడు. సమీపంలోని పొలానికి చెందిన రైతు అతని పొలంలోని చెత్తకు నిప్పుపెట్టాడు. అదికాలుకుంటూ వచ్చి వెంకటరమణ పొలంలోని కందిపంటకు నిప్పు అంటుకోవటంతో మొత్తం కాలిబూడిదైంది. ఎకరా 12క్వింటాళ్ల దిగుబడి వచ్చేదని, మొత్తంగా తనకు రూ.1.50లక్షల పంటనష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆదుకొని తనకు పంటనష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరాడు.



మంటల్లో కాలిపోయిన కందిపంటను చూపుతున్న కౌలు రైతు బోయవెంకటరమణ

అన్ని వర్గాల బలోపేతానికే సంక్షేమ పథకాలు

ఆత్మకూరు: అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఎంఏ రషీద్, పట్టణాధ్యక్షుడు సయ్యద్‌మీర్, కన్వీనర్ అధ్యక్షులు సుల్తాన్ అన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలకు అందిస్తున్న పథకాలపై వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్లు ఆదివారం ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 2, 15, 16, 19 , 24 వార్డుల్లో ఇంటింట తిరుగుతూ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ స్టిక్కర్లను అతికిస్తూ ప్రజలు చెప్పే చిన్న చిన్న సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా వార్డుల వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే శ్రీపతిరావుపేటలో పుల్లారెడ్డి, కురుకుందలో జెడ్పీటీసీ కురుకుంద శంకర్‌రెడ్డి, కోట్ల నాగేశ్వరరెడ్డి, సర్పంచ్ మహబూబ్‌బీ, బండెలమాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలంలోని 1వ వార్డు పరిధిలో ఆదివారం మూడో రోజు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎంఏ రజాక్ పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న పథకాల పట్ల ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు.

వెలుగోడు: ప్రతి ఇంటిలో జగనన్నే మా భవిష్యత్ అంటూ పోస్టర్లు వెలుస్తున్నాయి. మండలంలో ఆదివారం శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం చేపట్టారు. వేల్పనూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీటీసీ తోయ జనాభారెడ్డి ఆధ్వర్యంలో సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, ఆ పార్టీ నాయకులు గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకొని వారికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక చేకూరిన లబ్ధి, పొందిన ప్రయోజనాలతో పాటు గత ప్రభుత్వంలో మోసపోయిన, మోసగించిన విధానాన్ని వివరించారు. రెండు ప్రభుత్వాలకు మధ్య ఉన్న వ్యత్యాసం ఏమిటి అన్నది చెప్పారు. అలానే ప్రజా మద్దతు పుస్తకంలో పొందుపరిచిన ఐదు ప్రశ్నలకు వారి సమాధానాన్ని నమోదు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంకిరెడ్డి, పల్లె.హరినాథ్ రెడ్డి, పోతం.వేణు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో ఓ ఇంటివద్ద సంక్షేమ పథకాలను వివరిస్తున్న మున్సిపల్ కో ఆప్షన్‌సభ్యుడు రషీద్, నాయకులు



శ్రీశైలంలో ప్రజల అభిప్రాయాలు సేకరిస్తున్న వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎంఏ రజాక్

మరో మారు జగనన్నను ఆశీర్వదించండి

జూపాడుబంగ్లా: వచ్చే ఎన్నికల్లో మరోమారు జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ సచివాలయ కన్వీనర్లు గడ్డం హనుమంతరెడ్డి, ఉస్మాన్ బాషా, గృహసారథులు చిన్న రంగస్వామిరెడ్డి, బోయభాస్కర్, బోయ రమేష్ కోరారు. నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని తర్తూరు గ్రామంలో 'జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రంతో కూడిన స్టిక్కర్లను ఆయా ఇళ్ల గోడలపై అతికించారు.

పేదల కష్టాలు తీరుస్తున్న సీఎం జగన్



గాజులపల్లెలో ప్రజలకు పథకాలను వివరిస్తున్న గోపవరం సొసైటీ చైర్మన్ గాజులపల్లె కిట్టు

మహానంది: ప్రజాసంకల్పయాత్రలో పేదల కష్టాలు చూసి ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, గోపవరం సొసైటీ చైర్మన్ గాజులపల్లె వి.రామకృష్ణుడు(కిట్టు), జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి అన్నారు. సీతారామాపురం గ్రామంలో ఆదివారం జగనన్నేమా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. తిమ్మాపురంలో సర్పంచ్ కల్లె శ్రీలక్ష్మి, సొసైటీ చైర్మన్ పగడాల నాగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. నందిపల్లె గ్రామంలో సూర్యనందీశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ సాగేశ్వరరెడ్డి, మహానందిరెడ్డిల ఆధ్వర్యంలో జరిగింది. గాజులపల్లె స్టేషన్‌లో మాజీ ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసులు, బాలయ్యగౌడు ఆధ్వర్యంలో, బొల్లవరంలో షరీఫ్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు.

ఈస్టర్ వేడుకల్లో అపశ్రుతి

బండిఆత్మకూరు: మండలంలోని శింగవరం గ్రామంలో ఆదివారం జరిగిన ఈస్టర్ వేడుకల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. గిరక బండి లాగడంతో గుండెనొప్పికి లోనై గ్రామానికి చెందిన వెంకటరాముడు (28) మృతి చెందాడు. పోటీల్లో భాగంగా ఎద్దుల బండి రెండు చక్రాలు కట్టేసి, ఎద్దుల స్థానంలో ఇద్దరు వ్యక్తులు బండిని ఎక్కువ దూరం లాగినవారిని విజేతగా నిర్ణయిస్తారు. ఇందులో భాగంగా వెంకటరాముడుతో పాటు మరో వ్యక్తి బండి లాగారు. వీరి అందరికంటే తక్కువ సమయంలో ఎక్కువ దూరం బండి లాగి విజేతలుగా నిలిచారు. అయితే వెంకటరాముడు ఇంటికి వెళ్లి గుండె నొప్పి తీస్తుందని పడుతున్నాడు. ఆ తరువాత నొప్పి అధికం కావడంతో తండ్రి వెంకటయ్య, తల్లి లక్ష్మీదేవితో పాటు కుటుంబసభ్యులు నంద్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక మృతిచెందాడు.

శ్రీలక్ష్మీరంగనాథుని దర్శనానికి పోటెత్తిన భక్తులు





దేదీప్యమానంగా భక్తులకు అభయమిస్తున్న శ్రీ రంగనాథస్వామి, శ్రీలక్ష్మీదేవి అమ్మవారు

- సెలవులు రావడంతో దర్శనానికి బారులు తీరిన భక్తులు
- ఇప్పటిదాకా సుమారు 3లక్షల భక్తులు స్వామి,అమ్మవార్ల దర్శనం

జూపాడుబంగ్లా: శని, ఆదివారాలు వరుసగా సెలువులు రావడంతో తర్తూరు శ్రీలక్ష్మీరంగనాథుని దర్శనార్థం భక్తులు పోటెత్తారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు గత నెల 29న ప్రారంభమై ఈనెల 7తేదీ నాటికి ముగిసాయి. అయినా భక్తులు స్వామివారి దర్శనార్థం బారులు తీరుతూనే ఉన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే తర్తూరు జాతరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో ఎంతో పేరుంది. వాస్తవాని తర్తూరు జాతర స్వామివారి రథోత్సవం అనంతరం ప్రారంభమై నెలరోజుల పాటు జరుగుతుంది. కాలక్రమేణా జాతరలో కలప, ఎద్దుల విక్రయాలు తగ్గిపోవటంతో ప్రస్తుతం పక్షం రోజులకే పరిమితమైంది. ఈనెల 3న నిర్వహించిన గరుడోత్సవం నుంచి స్వామి, అమ్మవార్ల దర్శనానికి భక్తుల తాకిడి ప్రారంభమై నేటికీ కొనసాగుతూనే ఉంది. ఇప్పటి దాకా సుమారు 3లక్షల మంది స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ఉంటారని అంచనా. శనివారం ఒక్కరోజే ఉదయం నుంచి సాయంత్రం దాకా 18వేల మంది భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నట్లు అలయ సిబ్బంది తెలిపారు. మరో మూడు రోజులపాటు స్వామి, అమ్మవార్ల దర్శనానికి భక్తుల తాకిడి ఉంటుందని చెప్పారు. భక్తుల తాకిడి తగ్గగానే స్వామి, అమ్మవార్ల హుండీ లెక్కింపు చేస్తామని వెల్లడించారు.



శ్రీలక్ష్మీరంగనాథస్వామి వార్ల దర్శనానికి ఆలయం వెలుపల వేచి ఉన్న భక్తులు

కరికాల సత్రం నూతన కార్యవర్గ ఎన్నిక

శ్రీశైలం: క్షేత్రపరిధిలోని శ్రీభ్రమరాంబామల్లికార్జున కరికాల భక్త (కై కాల కై కోలన్)అన్నదాన సత్రం నూతన కార్యవర్గాన్ని ఆదివారం సాయంత్రం ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు కామాటి లక్ష్మణ రావు తెలిపారు. కమిటీ సహాయ కార్యదర్శిగా వెంకటరావు, ప్రసాదరావు, ఉపాధ్యక్షుడిగా వెంకటశ్రీనివాసులు, జనరల్ సెక్రటరీ ముక్తేశ్వర రావు, కోశాధికారిగా కారెల్ల మల్లికార్జునరావుతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు వెల్లడించారు. వ్యవస్థాపక కమిటీలో పాలాటి బాలయోగి , రామారావు, బీడీ కృష్ణశివన్నారాయణ యథావిధిగా కొనసాగుతారని అధ్యక్షుడు లక్ష్మణరావు తెలిపారు.



నూతన కమిటీ సభ్యులతో అధ్యక్షుడు లక్ష్మణరావు

తర్తూరు చీకులకు భలే గిరాకీ

జూపాడుబంగ్లా: తర్తూరు శ్రీరంగనాథుని జాతరలో విక్రయించే మాంసపు (కడ్డీలు)చీకులు ఎంతో ప్రసిద్ధి. జాతరకొచ్చిన భక్తులు వారి ఆర్థిక స్థోమతను బట్టి మాంసపు, చికెన్ చీకులు తినకుండా వెనుదిరగరు. దీంతో జాతరలో చీకులకు భలే గిరాకి ఏర్పడింది. దీనిని అసరాగా చేసుకొని వ్యాపారులు కిలో చీకులు రూ.800 చొప్పున విక్రయిస్తున్నారు. వాస్తవానికి పట్టణాల్లో కిలో మాంసం రూ.700, పల్లెల్లో రూ.650 చొప్పున విక్రయిస్తుండగా జాతరలో కిలో రూ.800ల చొప్పున విక్రయిస్తూ భక్తుల జేబులకు చిల్లులు వేస్తున్నారు. దీనికితోడు తప్పుడు తూకాలతో భక్తులను మోసగిస్తుండటంతో కొనుగోలు దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కిలో చీకులను కొనుగోలు చేస్తే కేవలం 800 గ్రాములు మాత్రమే తూకం వేసి నిలువునా ముంచుతున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా వ్యాధులు సోకిన గొర్రెలను కోసి పొట్టేలు మాంసమంటూ విక్రయించి బురిడికొట్టిస్తున్నారు. ఆహారభద్రత అధికారులతోపాటు తూనికలు, కొలతలశాఖ అధికారులు చర్యలు తీసుకొని తప్పుడు తూకాలతో మోసగిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.



చీకులను సిద్ధం చేస్తున్న దృశ్యం



మాంసం కొనుగోలు చేసేందుకు గుమికూడిన మాంసం ప్రియులు

పాపులను రక్షించేందుకు ఏసు పునరుత్థానుడయ్యేను

- ఘనంగా ఈస్టర్ పండుగ



ఆత్మకూరులో రంగులు చల్లుకుంటున్న యువకులు

నందికొట్కూరు: పాపులను రక్షించేందుకు లోక రక్షకుడు పునరుత్థానుడయ్యాడని రెవరెండ్ ఫాదర్ వరప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వెలసిన ఆయా చర్చిల్లో అర్ధరాత్రి, మధ్యాహ్నం వరకూ క్రైస్తవ భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. లోక రక్షకుడు చెప్పిన మార్గంలో నడిచిన వారికి మోక్షపు మార్గం ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో సీఎస్ఐ టౌన్ చర్చి కార్యదర్శి జాన్ క్రిస్టోస్టం, వివిధ సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

మిడుతూరు: మండల కేంద్రంతో పాటు మాసపేట, ఉప్పలదడియ, కడుమూరు, 49– బన్నూరు, చౌట్కూరు, తలముడిపి, చెరుకుచెర్ల, తదితర గ్రామాల్లో ఈస్టర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉప్పలదడియ ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ శ్యామ్‌కుమార్ ఈస్టర్ పర్వదిన విశిష్టతను వివరించారు.

ఏసు క్రీస్తు సజీవుడుగా తిరిగి వచ్చిన రోజు

పాములపాడు:ఏసు క్రీస్తు సమాధి నుంచి సజీవుడుగా తిరిగి వచ్చిన రోజు ఈస్టర్ పండుగగా ఘనంగా జరుపుకుంటున్నట్లు జస్ట్ మినిస్ట్రీ వ్యవస్థాపకుడు బ్రదర్ సమ్సోన్ ఎఫ్రా అన్నారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవులు ఈస్టర్ పండుగను ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.



పాములపాడు జెరూషలేం శాలలో ప్రార్థన చేస్తున్న భక్తులు

కొత్తపల్లి: మండలంలో అన్ని గ్రామాలలో క్రైస్తవులు క్రీస్తు పునరుర్థాన పండుగ (ఈస్టర్) వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ట్రాక్టర్లలో, ఎడ్లబండ్లలో రంగులు కలుపుకొని యేసు తిరిగిలేచాడన్న సంతోషంలో ఒకరిపై ఒకరు జల్లుకుంటు సంబరాలు చేసుకున్నారు. కొత్తపలిల సీఎస్ఐ ప్రెస్బిటేట్ చైర్మన్ రేవ.డాక్టర్ గద్ద ఇమ్మానుయేలు సామ్వేల్ పీటర్ అన్ని సంఘాలకు వెళ్లి క్రీస్తు గురించి పరిచర్య చేశారు.

పగిడ్యాల: మండలంలోని పాత, కొత్త ముచ్చుమర్రి, పడమర వనుములపాడు, సంకిరేణిపల్లె, పగిడ్యాల, పాలమర్రి, లక్ష్మాపురం, పడమర ప్రాతకోట, నెహ్రూనగర్ తదితర గ్రామాల్లోని క్రైస్తవులు ఆదివారం పునరుద్ధాన పండుగ వేడుకలను ఆర్భాటంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రెవరెండ్ ఏ. యోహాన్ బైబిల్ ప్రవచనాలను క్రైస్తవులకు వివరించారు. అనంతరం దేవనగర్ కాలనీలోని కొవ్వొత్తులతో దేవుని స్తుతిస్తూ ర్యాలీ చేపట్టారు. అలాగే యవ్వనులు రంగు నీళ్లు చల్లుకుని సంబరాలు చేశారు.

జూపాడుబంగ్లా: ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని తాటిపాడు, జూపాడుబంగ్లా, తరిగోపుల, మండ్లెం, తంగడంచ, తరిగోపుల, పారుమంచాల, తూడిచెర్ల తదితర గ్రామాల్లోని చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



నందికొట్కూరు సీఎస్ఐ టౌన్ చర్చిలో ప్రసంగిస్తున్న రెవరెండ్ ఫాదర్ వరప్రసాద్



పగిడ్యాలలో కొవ్వొత్తులతో ప్రదర్శన చేస్తూ క్రీస్తును ఆరాధిస్తున్న క్రైస్తవులు


ఆత్మకూరు: పట్టణంలోని ఇందిరానగర్, ఎస్పీజీపాలెం, ఏబీయంపాలెం తో పాటూ పలు కాలనీలు, మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఈస్టర్ పండుగను సాంప్రదాయతీరిలో జరుపుకున్నారు. పలు కాలనీల్లో యువకులు ట్రాక్టర్లు, ఇతర వాహనాల ద్వారా రంగుల డ్రమ్ములతో వీధుల్లో తిరుగుతూ యువత రంగులు చల్లుకొని సంబరాలు చేసుకున్నారు.

కేసీలో తగ్గిన నీరు

పాములపాడు: సీమ రైతులకు వర ప్రసాదాయిని కేసీ కాలువ. కేసీ ఆయకట్టు కింద వరి సాగు చేసిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి కారణం ప్రస్తుతం కేసీ కాలువలో నీరు తగ్గిపోవడమే. మండలంలో కేసీ ఆయకట్టు కింద 26హెక్టార్లలో వరి సాగులో ఉంది. ప్రస్తుతం కంకి దశలో పైరు ఉంది. ఈ సమయంలో నీరు తడి అందించకపోతే కంకిలో నాణ్యత తగ్గుతుందని రైతులు వాపోతున్నారు. ఒక తడి నీటిని పైరుకు అందించిననూ పంట చేతి కొస్తుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మద్దూరు, వానాల గ్రామాల్లో వరి అధికంగా సాగులో ఉంది. తూడిచెర్ల సబ్‌ఛానల్‌కు నీరివ్వాలని కోరుతున్నారు.

లాకిన్స్‌లా వరకు 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

ఈ విషయంపై కేసీసీ ఏఈ శ్రీనివాసనాయక్‌కు వివరణ కోరగా ప్రస్తుతం సుంకేసుల నుంచి 800 క్యూసెక్కుల నీరు దిగువకు వస్తోందని, కేసీ కెనాల్ 120వ కిలో మీటర్ లాకిన్స్‌లా వద్దకు 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందన్నారు. అక్కడి నుంచి నిప్పులవాగుకు 100క్యూసెక్కులు, తూడిచెర్ల సబ్ చానల్‌కు 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు వివరించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నీరు వస్తుందని చెప్పారు.



:కేసీలో తగ్గిన నీరు